క్లుప్తంగా

నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోల్ నుంచి పొల్కంపల్లికి వెళ్లే రోడ్డు అధ్వానంగా మారిందని, వెంటనే రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి మంగళవారం కే. బార్గవ్ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గుంతలుగా రోడ్డు మారడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఈ విషయంలో స్పందించిన ఎమ్మెల్యే రోడ్డు మరమ్మతు పనులను వెంటనే చేపట్టాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం



మాట్లాడుతున్న సుభాష్

మాడ్గుల: సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నమ్మించి మోసం చేసిందని మాజీ మార్కెట్ డైరెక్టర్ సురమళ్ల సుభాష్ ఆరోపించారు. మంగళవారం మాడ్గుల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఆరు గ్యారెంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. రైతు భరోసా నేటికీ విడుదల చేయలేదని, భరోసాకు మంగళం పాడే ప్రయత్నాలను ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పోచమ్మ దేవాలయానికి విరాళం



ఆర్థిక సహాయం అందజేస్తున్న నాయకులు

తలకొండపల్లి: కల్వకుర్తి పట్టణంలోని శ్రీమాతా పోచమ్మ దేవాలయానికి రూ. 50 వేలు విరాళం అందజేశారు. మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ఉప్పల వెంకటేశ్ మంగళవారం హైదరాబాద్‌లో ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దేవాలయ అభివృద్ధికి భవిష్యత్‌లో మరింత సహాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలిత, జ్యోతయ్య, గణేష్, కిష్టయ్య, నరసింహ, శ్రీనివాసులు, రాజశేఖర్, బాలస్వామి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న యాదిలాల్

కడ్తాల్: టీడీపీ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అడ్‌హక్ కమిటీ సభ్యులు, సీనియర్ న్యాయవాది అండేకార్ యాదిలాల్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో టీడీపీ డిజిటల్ సభ్యత్వ నమోదును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా యాదిలాల్ మాట్లాడారు. టీడీపీతోనే బడుగు బలహీన వర్గాలకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ రాజ్, యాదయ్య, శివ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం.. మహాదానం

మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి

షాద్‌నగర్‌రూరల్: అన్నదానం మహాదానమని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని చౌడమ్మగుట్ట ఆంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే ఆర్థిక సహకారంతో అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై ఆంజనేయస్వామి, అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యాదయ్యయాదవ్, మున్సిపల్ మాజీ చైర్మన్ అగ్గనూరి విశ్వం, మాజీ ఎంపీపీ వన్నాడ ప్రకాశ్‌గౌడ్, కొంకళ్ల చెన్నయ్య, గూనెల్లి రమేశ్ అప్ప, శ్రీశైలంగౌడ్, రాజేశ్వర్, రమేశ్, కృష్ణారెడ్డి, శివశంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడలు ముఖ్యం



తలకొండపల్లి: క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీడీఓ శ్రీకాంత్ తదితరులు



యాచారం: ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి సంధ్యారాణి

- ఎంపీడీఓలు, మండల ప్రత్యేకాధికారులు
- సీఎం కప్పు క్రీడా పోటీలు ప్రారంభం

తలకొండపల్లి: చదువుతో పాటు క్రీడలు ముఖ్యమని అధికారులు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్పు పోటీలను ఎంపీడీఓ శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడారు. క్రీడలతో మానసికోల్లాసంతో పాటు, దేహదారుఢ్యం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రఘు, రాష్ట్ర కిసాన్‌సెల్ కార్యదర్శి మోహన్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ అజీం, మాజీ ఉప సర్పంచ్ అనిల్, బోళ్ల యాదగిరి, డీసీసీ ప్రధాన కార్యదర్శి రవీందర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ, హెచ్ఎం ఝాన్సీ, తుమ్మ నర్సింహ, పీడీలు పరమేశ్, పాండు, సాయి, రాధా, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు తప్పనిసరి

యాచారం: చదువుతో పాటు క్రీడలు ముఖ్యమని మండల ప్రత్యేకాధికారి సంధ్యారాణి పేర్కొన్నారు. యాచారం ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి పోటీలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ప్రపంచంలో నేటి మేటి క్రీడాకారులంతా గ్రామీణ ప్రాంతాల్లోని గల్లీల్లో నేర్చుకున్నవారేనని గుర్తు చేశారు. మండల కోఆర్డినేటర్ మల్లేశ్ మాట్లాడారు. మొదటి రోజు వాలీబాల్, రెండో రోజు బుధవారం కబడ్డీ, మూడో రోజు ఖోఖో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి, వివిధ పాఠశాలల పీడీ, పీఈటీలు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారుల ప్రోత్సాహానికే సీఎం కప్

కడ్తాల్: గ్రామీణ క్రీడాకారుల ప్రతిభ, పాటవాలను వెలుగులోకి తీసుకువచ్చి, వారిని ప్రోత్సహించేందుకు క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాటగీత, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి పోటీలను తహసీల్దార్ ముంతాజ్, ఎంపీడీఓ సుజాత, ఎంఈఓ సత్యనారాయణతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మానాయక్, మార్కెట్ డైరెక్టర్ నరేశ్‌నాయక్, జహంగీర్‌అలీ, యాదయ్య, రామకృష్ణ, పాఠశాల హెచ్ఎం జంగయ్య, ఉపాధ్యాయులు రాధాకృష్ణరెడ్డి పాల్గొన్నారు.

మంచాలలో..

మంచాల: గ్రామీణ ప్రాంతాల్లోని యువతి, యువకులు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని మంచాల పీఏసీఎస్ చైర్మన్ వెదెరె హన్మంత్‌రెడ్డి అన్నారు. మంచాల మండల కేంద్రంలో ఎంపీడీఓ బాల శంకర్ ఆధ్వర్యంలో సీఎం కప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సుజాత, తహసీల్దార్ ఎంవీవీ ప్రసాద్, సీఐ మధు, ఎంఈఓ రాందాస్, పీఏసీఎస్ డైరెక్టర్లు వెంకటేశ్, వేణుగోపాల్‌రావు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.



కడ్తాల్: క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న అధికారులు, నాయకులు



మంచాల: క్రీడలను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



యాచారం: మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి సంధ్యారాణి, ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి

విద్యార్థుల్లో పోటీతత్వం పెరగాలి

ఎంఈఓ పాండు

ఆమనగల్లు: విద్యార్థుల్లో పోటీతత్వం పెరిగినప్పుడే రాణిస్తారని ఎంఈఓ పాండు పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణంలోని శ్రీ వాసవీ కల్యాణ మండపంలో గురువారం జ్ఞానవాహిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాల చూచిరాత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ పాండు ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించి విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాఠ్యపుస్తకాలు చూస్తూ పరీక్షలు రాయడంతో విద్యార్థుల్లో పఠనా సామర్థ్యం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జ్ఞానవాహిని ఫౌండేషన్ అధ్యక్షుడు రవీంద్రనంద్, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, కోశాధికారి సత్యం, ఫౌండర్ రంగారావ్, సభ్యులు రామనాథం, బికుమాండ్ల నర్సింహా, డాక్టర్ శ్రీనివాస్, యాదగిరి, జగదీశ్, నర్సింహా, శ్రీనివాస్, సతీష్, సురేశ్, సాయిబాబా, ప్రసాద్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఆమనగల్లులో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

బస్టాప్‌లో వెలుస్తున్న దుకాణాలు



బస్టాప్‌లో కొబ్బరి బొండాల దుకాణం

- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందుల్లో ప్రయాణికులు

తుర్కయంజాల్: పురపాలక సంఘం పరిధిలోని సాగర్ రహదారిపై బస్ స్టాప్‌లో ప్రయాణికులు నిల్చునే అవకాశం లేకుండా దుకాణాలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రయాణికులు వేచి ఉండాల్సిన చోట ఆటోలు, దుకాణాలు ఏర్పాటు చేయడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని అధికారులు పట్టించుకోవడం లేదు. గుర్రంగూడ చౌరస్తా నుంచి మొదలుకుని మన్నెగూడ వరకు బస్ స్టాప్‌లలో ఇదే పరిస్థితి దాపురించింది. ఈ విషయంలో ఆర్టీసీ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

క్రమశిక్షణతో చదువుకోవాలి

ఆమనగల్లు: విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకోవాలని లయన్స్‌క్లబ్ జిల్లా చైర్మన్, కంటి వైద్యులు చంద్రశేఖర్ కోరారు. ఆమనగల్లు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం తన మనవడు నిహాల్ సాయి పుట్టినరోజు సందర్భంగా క్లాస్‌మేట్‌క్లబ్ సహకారంతో పదోతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు క్లాస్‌మెట్ క్లబ్ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పాండు, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్, ఉపాధ్యాయులు అశోక్‌రెడ్డి, మహేశ్, కృష్ణయ్య, స్థానికులు అనూష, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.



స్టడీ మెటీరియల్ అందిస్తున్న చంద్రశేఖర్

లక్ష్య సాధనకు కృషి చేయాలి



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద బారికేడ్ ఏర్పాటు చేస్తున్న నాయకులు, విద్యార్థులు

మాజీ సర్పంచ్ బక్కి కుమార్

తలకొండపల్లి: విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలని మాజీ సర్పంచ్ బక్కి కుమార్ పేర్కొన్నారు. మండల పరిధిలోని చంద్రధనకు చెందిన నిదురం చరణ్ యాదవ్ ఇటీవల మృతి చెందాడు. ఆయన జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు నిదురం రాణి, రాజు యాదవ్‌లు ట్రాఫిక్ కంట్రోల్ బోర్డ్స్‌ను మంగళవారం గ్రామ పంచాయతీకి బహూకరించారు. దాన్ని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఏర్పాటు చేశారు. మాజీ సర్పంచ్ బక్కి కుమార్, దాతలు రాజు, రాణిలతో పాటు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ చదువుకుంటే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సీఎం కప్

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ ఆవరణలో సీఎం కప్–2024 క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కుసుమమాధురి ఒక ప్రకటనలో తెలిపారు. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను జిల్లాస్థాయికి ఎంపిక చేస్తారని ఆమె పేర్కొన్నారు.

పేదింటి ఆడబిడ్డ వివాహానికి చేయూత

కడ్తాల్: మండల కేంద్రంలోని 6వ వార్డుకు చెందిన దివంగత కేశనిశివ, బాలమ్మ దంపతుల కూతురు మాధవి వివాహానికి, రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ చేయూతనందించారు. నిరుపేద కుటుంబం కావడంతో మాధవి వివాహం చేయడానికి కుటుంబం సభ్యులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానికుల ద్వారా ట్రస్ట్ చైర్మన్ దశరథ్‌నాయక్ తెలుసుకుని మంగళవారం ఆమెకు రూ.21 వేలతో పాటు, పట్టుచీర అందజేశారు. ఈ సందర్భంగా దశరథ్‌నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహరెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ లాయక్‌అలీ, మాజీ ఎంపీటీసీ గోపాల్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రామకృష్ణ, లక్ష్మణ్‌చారి, నర్సింహ, అశోక్, రాంచంద్రయ్య, గణేశ్, అంజి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడికి సత్కారం



శ్రీకాంత్‌ను సత్కరిస్తున్న శివసేనారెడ్డి

ఆమనగల్లు: యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా గెలుపొందిన వస్పుల శ్రీకాంత్‌ను రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి సత్కరించారు. హైదరాబాద్‌లో మంగళవారం శివసేనారెడ్డిని వస్పుల శ్రీకాంత్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వస్పుల శ్రీకాంత్‌ను శివసేనారెడ్డి సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నందిగామ: మండల కేంద్రమైన నందిగామలో నూతనంగా నిర్మిస్తున్న ఎంపీడీఓ భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధికారులు, కాంట్రాక్టర్‌కు సూచించారు. మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఎంపీడీఓ భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పాటైన నందిగామ మండల కేంద్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం మండల కార్యాలయాన్ని ఏర్పాటు చేయలేకపోయిందని విమర్శించారు. కేవలం శంకుస్థాపన చేసి చేతులు దులుపుకున్నారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వీలైనంత త్వరగా ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణాలను పూర్తిచేస్తోందన్నారు. వచ్చే జనవరి 26లోపు ఎంపీడీఓ భవన నిర్మాణాన్ని పూర్తి చేసినట్లయితే జెండాను ఎగురవేస్తామని వివరించారు. భవనాలతో పాటు గ్రంథాలయం, ప్రెస్‌క్లబ్‌ను సైతం నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో పీఆర్ఏఈ హేమంత్, ఏఎంసీ డైరెక్టర్ నర్సింహ, నాయకులు, కాంట్రాక్టర్ భిక్షపతి పాల్గొన్నారు.



ఎంపీడీఓ భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

సాయన్న ఆశయ సాధనకు కృషి

తలకొండపల్లి: పండుగ సాయన్న ఆశయ సాధనకు కృషి చేయాలని ముదిరాజ్ సంఘం నాయకులు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పండుగ సాయన్న వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సంఘం మండల అధ్యక్షుడు బొల్ల యాదగిరి, గ్రామ కమిటీ అధ్యక్షుడు బాలయ్య, మండల ప్రధాన కార్యదర్శి పుట్ట పాండు, మాజీ సర్పంచ్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ అనిల్, ముదిరాజ్ మండల అధ్యక్షుడు సుదర్శన్, పాండు ప్రసాద్, బాలకృష్ణ, శ్రీనివాస్, మహేశ్, శ్రీను, మల్లేశ్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



తలకొండపల్లి: సాయన్న వర్ధంతి వేడుకలు

వైభవంగా అయ్యప్ప పడిపూజ

చేవెళ్ల: స్వామి శరణం.. అయ్యప్ప శరణం స్వామియే అయ్యప్ప.. అయ్యప్పో స్వామియే అంటూ భక్తుల నినాదాలు, స్వామివారి భక్తిగీతాలతో మల్కాపూర్ గ్రామం భక్తిభావంతో నిండిపోయింది. మండలంలోని మల్కాపూర్‌లో మంగళవారం గ్రామానికి చెందిన సీహెచ్ వెంకటేశ్ 18వ పడిపూజను నగరానికి చెందిన అరుణ్ గురుస్వామి చేతుల మీదుగా వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న అయ్యప్ప మాలధరించిన స్వాములతో పాటు ఇతర మండలాలకు చెందిన స్వాములు సైతం పెద్దసంఖ్యలో తరలివచ్చారు. పూజలో భక్తి గీతాలు ఆలపించేందుకు ప్రత్యేక భజన బృందాలను ఏర్పాటు చేయించారు. దీంతో గ్రామంలో భక్తిపారవశ్యం సంతరించుకుంది. స్వాములకు, ప్రజలకు సీహెచ్ పాండు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పూజల్లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు కార్తీక్‌రెడ్డి, మండలంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభాకర్, వెంకటేశ్, గణేశ్, వంగ శ్రీధర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి, బీజేపీ యువ నాయకుడు డాక్టర్ వైభవ్‌రెడ్డి, గురుస్వాములు కృష్ణానస్ పంతులు, ఉమా శంకర్ గురుస్వామి, సత్యనారాయణ, సుబుద్ధి, గ్రామ నాయకులు, ప్రజలు తదితరులు ఉన్నారు.



పడి వెలిగిస్తున్న స్వాములు

తెలంగాణ చరిత్రను మార్చలేరు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు కాంగ్రెస్ తల్లి వద్దురా...తెలంగాణ తల్లి ముద్దురా అంటూ నినాదాలు చేస్తూ ఇబ్రహీంపట్నం, ఆమనగల్లు, కల్వకుర్తి నియోజకవర్గాల్లో తెలంగాణ తల్లి విగ్రహానికి, చిత్రపటాలకు బీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. విగ్రహం మార్చినంత సులువుగా తెలంగాణ చరిత్రను మార్చలేరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆవిష్కరించిన విగ్రహాన్ని విమర్శించారు.



ఇబ్రహీంపట్నం: తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



ఆమనగల్లు: క్షీరాభిషేకం చేస్తున్న పత్యానాయక్



కడ్తాల్‌లో..



తలకొండపల్లిలో..



మాడ్గులలో..